






## గేమ్ చేంజర్ సాంగ్ సెట్‌కు ₹12 కోట్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్, క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమా గేమ్ ఛేంజర్. దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి వస్తున్న 50వ సినిమాగా గేమ్ ఛేంజర్ సెట్స్ పైకి వెళ్లింది. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా 2024 ఆగస్టు ని టార్గెట్ చేసేలా ఉంది. 2024 సంక్రాంతికే రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఆశించారు కానీ షూటింగ్ డిలే అవుతుండడంతో రిలీజ్ వెనక్కి వెళ్తోంది. అసలు గేమ్ ఛేంజర్ సినిమా విషయంలో ఏం జరుగుతుంది అనుకుంటున్న సమయంలో దీపావళి ఫెస్టివల్ కి "జరగండి" సాంగ్ ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేసారు శంకర్ సినిమాలో సాంగ్స్ చాలా లావిష్ గా ఎక్స్ట్రాడినరీ లొకేషన్స్ లో ఉంటాయి. అందుకే తగ్గట్లే జరగండి సాంగ్ ని కూడా శంకర్... దాదాపు 12 కోట్లు ఖర్చు పెట్టి ఒక సెట్ వేయించాడని... ఆన్ స్క్రీన్ చూసినప్పుడు సెట్ చాలా రియలిస్టిక్ గా ఉంటుందని టాక్. దాదాపు వారం రోజుల పాటు శంషాబాద్ లో వేసిన సెట్ లో ప్రభుదేవా కంపోజ్ చేసిన స్టెప్స్ తో ఈ జరగండి సాంగ్ తెరకెక్కింది.

## ఎన్టీఆర్ డూప్‌తో వార్-2

### యాక్షన్ సీన్స్ షూటింగ్



యంగ్ టైగర్ ఎన్టీఆర్, గ్రీక్ గాడ్ హ్రితిక్ రోషన్ కలిసి నటించనున్న సినిమా 'వార్ 2'. వార్ సినిమాకి సీక్వెల్ గా, యష్‌రాజ్ స్పై యాక్షన్ ఫ్రాంచైజ్ నుంచి వస్తున్న సినిమా వార్ 2. బ్రహ్మాస్త్ర ఫేమ్ అయాన్ ముఖర్జీ వార్ 2 సినిమాని తెరకెక్కిస్తున్నాడు. ఎక్స్టెన్సివ్ ప్రీప్రొడక్షన్ వర్క్ కంప్లీట్ చేసుకున్న వార్ 2 ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. వార్ 2 కోసం అయాన్ హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్ ని కలిసి వెళ్లాడు. ఎన్టీఆర్ ని కలిసిన అతి తక్కువ రోజుల్లోనే వార్ 2 రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయిపోయింది. ఫైటర్ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న హ్రితిక్ రోషన్ వార్ 2 షూటింగ్ లో జాయిన్ అయిపోయాడు. ఎన్టీఆర్ దేవర షూటింగ్ కారణంగా వార్ 2 షూటింగ్ అటెండ్ అవ్వలేదు. ఎన్టీఆర్ కూడా ఉండాల్సి రావడంతో అయాన్ ముఖర్జీ వార్ 2 షూటింగ్ ని హ్రితిక్ రోషన్ అండ్ ఎన్టీఆర్ డూపుతో లాగేసాడట.

## నా తొలి ముద్దు ఆయనకే ఇస్తా!

### లిప్‌లాక్‌పై శ్రీలీల హాట్ కామెంట్స్



'భగవంత్ కేసరి' సినిమాతో మరో సూపర్ హిట్ అందుకున్న యువనటి శ్రీలీల పలు చిత్రాలతో బిజీగా ఉంది. వైష్ణవ్ తేజ్ తో కలిసి నటించిన 'ఆదికేశవ' చిత్రం రిలీజ్ కు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో శ్రీలీల డ్యాన్స్ తో అదరగొట్టేసిందని చెపుతున్నారు. పవన్ కల్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్, మహేశ్ బాబుతో గుంటూరు కారం సినిమాలతో పాటు నితిన్, విజయ్ దేవరకొండలతో కూడా కలిసి సినిమాలను చేస్తోంది. అయితే ఇంత వరకు శ్రీలీల హద్దులు దాటి నటించలేదు. తనకంటూ కొన్ని లిమిట్స్ పెట్టుకుని ముందుకు సాగుతోంది. ముఖ్యంగా అధర చుంబనాల వంటి సన్నివేశాలకు పూర్తిగా దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమెకు ఒక ప్రశ్న ఎదురయింది. ఒకవేళ టాలీవుడ్ లో లిప్ లాక్ సీన్ చేయాల్సి వస్తే ఏ హీరోతో చేస్తారని ఆమెను ప్రశ్నించగా...ఏ హీరోతో కూడా అలాంటి సీన్ లో నటించనని చెప్పింది.
తన మొదటి ముద్దు
తన భర్తకేనని
స్పష్టం చేసింది.



## వైష్ణవ్, శ్రీలీల రొమాన్స్

### మాస్ మసాలా సాంగ్ రెచ్చిపోయిన బ్యూటీ

పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్న 'ఆదికేశవ' నుంచి 'లీలమ్మో' అనే మాస్ పాట విడుదలైంది. మాస్ ప్రేక్షకులకు, అభిమానులకు సరికొత్త ట్రీట్ ని ఇవ్వడానికి ప్రముఖ నటీనటుల పేర్లను పాటల సాహిత్యంలో ఉపయోగించడం చూస్తుంటాం. ఇప్పుడు 'ఆదికేశవ' చిత్ర బృందం కూడా అదే ట్రెండ్ ని ఫాలో అవుతూ మాస్ మెచ్చే 'లీలమ్మో' అంటూ సాగే మూడో పాటను విడుదల చేసింది. 'లీలమ్మో' పాట విడుదల వేడుక హైదరాబాద్ లోని పార్క్ హయత్ లో అభిమానులు, మీడియా సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో చిత్ర బృందం పాల్గొన్నారు.

పెళ్లిచూపులు సినిమాతో క్రేజ్ తెచ్చుకున్నముద్దుగుమ్మ రితూవర్మ.. ఆ చిత్రం హిట్టైనా కూడా ఎందుకో కానీ ఈ అమ్మడికి తెలుగులో రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఆ తర్వాత నిఖిల్‌తో నటించిన కేశవ, నాని టక్ జగదీష్ కూడా యావరేజ్ కావడంతో రితూకు తెలుగులో అవకాశాలు తగ్గాయి. చివరగా నాగశౌర్య హీరోగా నటించిన "వరుడు కావాలెను' మూవీలో నటించింది.. ఆ మూవీ కూడా కలసి రాలేదు.. అయినా కూడా తాను చేయాల్సిన ప్రయత్నాలు చేస్తూ.. ఇక్కడ కాకపోయిన కోలీవుడ్‌లోనూ ట్రై చేస్తుంది.. గ్లామర్ షోకి సై అంటున్న రితూని దర్శకులు పట్టించుకుంటారో చూడాలి..